క్లుప్తంగా

జోరుగా రైల్వే గేటు పనులు



రైల్వే గేటు పనులను పరిశీలిస్తున్న అధికారులు

సామర్లకోట: వీకే రాయపురం రైల్వే గేటు పనులు జోరుగా సాగుతున్నాయి. గేటు పరిధిలో పట్టాల దిగువ భాగంలో ఉన్న రాళ్లను తొలగించడంతో పాటు, రైలు పట్టాలను మార్పు చేసే పనులను చేస్తున్నారు. దీని కారణంగా ఈ నెల 18వ తేదీ వరకూ రైల్వే గేటు మూసి వేస్తున్నట్టు రైల్వే అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. వీకే రాయపురం నుంచి రైతుల పొలాలు, ఉండూరు వెళ్లడానికి ప్రధాన మార్గంగా రైల్వే గేటు ఉంది. అయితే ఉండూరు వెళ్లాల్సిన వారు సామర్లకోట ఐదు తూముల వద్ద నుంచి ఉండూరు రైల్వే గేటు మీదుగా ఉండూరు వెళ్లాల్సి వస్తోంది. ఈ పనులకు కాకినాడకు చెందిన సీనియర్ సెక్షన్ ఇంజినీరు (వర్క్స్) ఎం.రమేష్ పరిశీలించారు.

12 నుంచి విశ్వేశ్వరస్వామి కల్యాణోత్సవాలు

కొత్తపల్లి: మండలంలోని కొమరగిరిలో వేంచేసిన అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 12 నుంచి 17 వరకూ వార్షిక కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు శనివారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 12న స్వామివారికి ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం, ధ్వజారోహణ, 13న స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తారు. 14న స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, 15న కార్తిక పౌర్ణమి సందర్భంగా త్రిశూలస్నానం, స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, గ్రామోత్సవం, తెప్పోత్సవం, జ్వాలాతోరణం, 16న పంచామృతాభిషేకాలు, 17న లక్షపత్రి పూజ, శ్రీపుష్ప యాగంతో ఉత్సవాలు ముగుస్తాయని వివరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లను వేగంగా నమోదు చేయాలి



సామర్లకోటలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి

సామర్లకోట: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓట్లను వేగంగా నమోదు చేయాలని పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. 2023కు ముందు డిగ్రీ పూర్తి చేసిన వారిని గుర్తించి ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. గతంలో ఓటరుగా నమోదు చేసుకున్న వారు కూడా కొత్త నమోదు చేసుకోవాలని అవగాహన పెంచాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల దరఖాస్తులపై బీఎల్ఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 129,130 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

రేషన్ బియ్యం సీజ్



రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

సామర్లకోట: ఉండూరు గ్రామంలో అక్రమ రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులు శనివారం రాత్రి సీజ్ చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఎంఎస్ఓ కమల ఆకస్మిక తనిఖీ చేశారు. దాంతో సుమారు 500 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు రేషన్ బియ్యం నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎంఎస్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చంద్రబాబు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్సీ డాక్టర్	92466 90633
ఆర్డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

అపార్‌తో అవస్థలెన్నో..!

- నత్తనడకన అపార్ నమోదు ప్రక్రియ
- ఆధార్ కార్డులో ఒకలా, పాఠశాల రికార్డులో మరోలా
- ఆధార్ నమోదు కేంద్రాల చుట్టూ విద్యార్థుల ప్రదక్షిణలు

పెద్దాపురం: నూతన విద్యా విధానంలో భాగంగా ఒక దేశం, ఒక స్టూడెంట్ పేరుతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆటోమెటిక్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్)' నమోదులో పలు సమస్యలు తలెత్తుతున్నాయి. ఆధార్ కార్డు తరహాలో ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులకు 12 అంకెల జీవిత కాలపు ఐడీ కార్డు కోసం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. ఆధార్ కార్డులో ఉన్న వివరాలు విద్యార్థికి సంబంధించి పాఠశాలలో ఉన్న వివరాలు తేడాలు ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు వీలుగా ప్రభుత్వం మొక్కుబడిగా ఓ నాలుగు పాఠశాలలో రెండు రోజుల పాటు ఆధార్ కార్డులో సవరణల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మిన్నకుంది.

ప్రతి విద్యార్థికి జీవిత కాలపు గుర్తింపు సంఖ్యతో కార్డు జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను ఇంతకు ముందే విడుదల చేసింది. విద్యార్థుల పూర్తి వివరాలను పొందుపరుస్తూ 'అపార్' పేరుతో 12 అంకెల సంఖ్యతో అధికారులు గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు చర్యలు చేపట్టారు. విద్యార్థుల ప్రస్తుత విద్యా సంవత్సర పురోగతిని అంచనా వేసేందుకు ఇది ఉపయోగపడుతుంది. అన్ని పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వీటిని జారీ చేసేందుకు విద్యాశాఖాధికారులు నిర్ణయించారు.



దివిలి సచివాలయం వద్ద ఆధార్ కార్డులో సవరణకై క్యూలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

మండలంలో మూడు, పని చేసేది ఒక్కటే..

పెద్దాపురం మండలంలో ఆధార్ కేంద్రాలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని దివిలి, కట్టమూరు, ఆర్‌బీ పట్నం గ్రామ సచివాలయాల్లో ఆధార్ అప్‌డేట్ కోసం ఆధార్ కేంద్రాలున్నాయి. వాటిల్లో దివిలి సచివాలయంలో మాత్రమే ఆధార్ సవరణ జరుగుతోంది. మిగిలిన కేంద్రాల్లో నెట్ సేవలు పనిచేయడం లేదనే కారణం చూపుతున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. దీంతో దివిలి సచివాలయంలో ఆధార్ సేవలు అందుబాటులో ఉండడంతో అక్కడ రద్దీ ఎక్కువగా ఉంది.

విద్యార్థుల ప్రదక్షిణలు

కేంద్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి 'అపార్' నంబరును ఇస్తోంది. దీనికి రిజిస్ట్రేషన్ అవ్వడానికి విద్యార్థి ఆధార్ కార్డు కీలకమైంది. ఆధార్ కార్డులోని పేరులో అక్షరదోషాలున్నా, పుట్టినరోజు తేడాగా ఉన్నా, బయోమెట్రిక్ అప్‌డేట్ అవ్వకపోయినా ఆ విద్యార్థ/ కి అపార్ నమోదు (క్రియేట్) కావడం లేదు. పాఠశాల యూ డైస్‌లో విద్యార్థ/ పేరు ఎలా ఉందో ఆధార్ కార్డులో కూడా అలా ఉంటేనే 'అపార్' నంబర్ క్రియేట్ అవుతుంది. దీంతో పాఠశాల విద్యార్థులు ఆధార్ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

తప్పులు సవరించుకుంటేనే..

సుమారు ఐదేళ్ల క్రితం కంటే ముందు ఆధార్ తీసుకున్న వారి వివరాల్లో పెద్ద ఎత్తున తప్పులు ఉన్నాయి. తప్పులను సరిదిద్దుకునేందుకు ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సివస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. విద్యార్థులకు అందుబాటులో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారుల ప్రకటనలు చేస్తున్న క్షేత్రస్థాయి అవి ఆచరణకు నోచుకోలేదనే విమర్శలున్నాయి.

వారం రోజులుగా తిరుగుతున్నా..



ఆధార్ కార్డులో తప్పులను సవరించుకునేందుకు ఆధార్ కేంద్రం చుట్టూ తిరుగుతున్నా. ఏరోజుకారోజు పనిచేయడం లేదంటూ సమాధానం. మూడు సార్లు వెళ్ళా. నాలుగో సారి పనిచేయడం లేదని, అందుకే సామర్లకోట పోస్టాఫీస్‌కి వెళ్లాను..

– హేమనందిని, తొమ్మిదో తరగతి విద్యార్థి, పులిమేరు, పెద్దాపురం మండలం

మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలి



విద్యార్థుల ఆధార్‌లో వివరాల మార్పునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. నాకు మారుని ఆధార్ కార్డులో పేరు సవరణ కోసం పది సార్లు ఆధార్ కేంద్రాల చుట్టూ తిరిగాను. ప్రతి పాఠశాలలో ఆధార్ అప్‌డేట్ కోసం మొబైల్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. విద్యార్థులు, తల్లిదండ్రుల కష్టాలను అధికారులు గుర్తించి మరిన్ని ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

-ఎం.సువర్ణ, విద్యార్థి తల్లి, చదలాడ, పెద్దాపురం మండలం

పంచారామ క్షేత్రంలో భక్తుల రద్దీ



పంచారామ క్షేత్రంలో గోపూజ చేసిన అర్చకులు

సామర్లకోట: కార్తిక మాసం శనివారం కావడంతో పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత చాళుక్య కుమారా రామభీమేశ్వరస్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు కావడంతో భక్తులు స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్తిక మాసంలో వన భోజనాలకు ప్రసిద్ధి కావడంతో అనేక మంది ఆలయంలోని రావి, ఉసిరి చెట్ల కింద పూజలు చేసి భోజనాలు చేశారు. ఈ మాసంలో అష్టమిని పవిత్రమై రోజుగా భావించి అనేక మంది ఉపవాస దీక్ష చేశారు. దీనిలో భాగంగా ఆలయంలో కార్తిక దీపాలను వెలిగించారు. ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో స్వామి వారికి గోపూజ, అభిషేకాలు, తొలి పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, అల్లకి రాజగోపాల్‌శర్మ, చెరుకూరి రాంబాబు, సన్నిధిరాజు భాస్కర్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ అవార్డుకు సైపూల్లా



సైయ్యద్ సైపుల్లా

సామర్లకోట: స్థానిక అగస్త్యనా మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సయ్యద్ సైపుల్లా దివంగత విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ అజాద్ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి రాష్ట్ర ఉర్దూ అకాడమి నుంచి మెయిల్ వచ్చిందని సైపుల్లా శనివారం తెలిపారు. ఈనెల 11వ తేదీన మొట్టమొదటి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో అవార్డు ఇవ్వడానికి తనను ఎంపిక చేశారని చెప్పారు. 2000 నవంబరు 12న మొట్ట మొదటిగా సామర్లకోటలో ఉపాధ్యాయుడిగా చేరాన్నారు. ఈ అవార్డుకు ఎంపిక కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ నెల 11వ తేదీన విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అవార్డు అందుకోనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సైపుల్లాను ఎంఈఓలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య అభినందించారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి



కుమారపురం న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి

పిఠాపురం: సమాజంలో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు సూచించారు. పిఠాపురం మండలం కుమారపురంలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. శాంతియుత జీవనానికి అవసరమైన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లా రాంబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగ రాజారావు, ఉప సర్పంచ్ బి.వీర్రాజు, మాజీ సర్పంచ్ ఎం.జగ్గారావు, న్యాయవాదులు బీఏకే బాబు, బి. ఏసురత్నం, వై.శ్రీనివాస్, కె.నూకరాజు, పి.గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుభాని జెండా పండగ



పెద్దాపురంలో గంధాన్ని ఊరేగిస్తున్న ముస్లిం

పెద్దాపురం: స్థానిక కవాడివీధి హజరత్ మహబూబ్ సుభాని జెండా పండగ శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. అగ్రో మాజీ డైరెక్టర్ సయ్యద్ జానీ ఆధ్వర్యంలో పుర వీధుల్లో పకీర్ల మేళా ససందల్ (గంధం) ఊరేగింపు నిర్వహించారు. బ్యాండ్ మేళతాళాలతో ముస్లిం సోదరులు అత్యంత భక్తిభావంతో జెండా పండగను నిర్వహించారు. ఆదివారం సాయంత్రం గంధోత్సవంలో భాగంగా పేదలకు వస్త్రదానం ఉంటుందని జానీ తెలిపారు. ఈ ఊరేగింపులో అధిక సంఖ్యలో ముస్లిం పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

సామర్లకోట: స్థానిక 23వ వార్డు సత్యనారాయణపురంలో ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకుడు విన్నకోట సురేష్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, సుగర్ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేస్తారని తెలిపారు.

26న వాక్ ఫర్ జీసస్

పెద్దాపురం: ప్రపంచ శాంతి కోసం ఏటా నిర్వహించే ఏసు కోసం నడక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26వ తేదీన వాక్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు క్రీస్తు శాంతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు, ఫాస్టర్ రెవరెండ్ నంగిన సత్యానందం, క్రిస్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్ తెలిపారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఆరేళ్లుగా ప్రపంచ శాంతి కోసం ఏసు కొసం నడక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కరోనా కారణంగా రెండేళ్ల వాక్ ఫర్ జీసస్ కార్యక్రమం చేయలేకపోయామన్నారు. ఈ నెల 26వ తేదీ ఉదయం 7 గంటల సుమారు 500 మంది మహిళలు దివిలి నుంచి పులిమేరు, గోరింట, వడ్లమూరు, జి.రాగంపేట, సామర్లకోట మీదుగా పెద్దాపురం పట్టణంలోని శతాబ్ది పార్కు వరకూ క్రీస్తు సువార్త ప్రకటిస్తూ భారీ ప్రదర్శన చేయనున్నట్టు తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నట్టు సత్యానందం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క విశ్వాసి పాల్గొని దేవుని దీవెనలు పొందాలని వారు కోరారు.

ఆకట్టుకున్న జ్యోతిర్లింగార్చన



సామర్లకోట పంచారామ క్షేత్రంలో జ్యోతిర్లింగార్చన

సామర్లకోట: కార్తిక మాసంలో పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత చాళుక్య కుమారా రామ భీమేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న లక్షపత్రి పూజల్లో భాగంగా శనివారం చేసిన జ్యోతిర్లింగార్చన ఆకట్టుకుంది. కార్తిక మాసంలో దీపాలు వెలిగించడం, ఆ దీపాలను జ్యోతిర్లింగార్చనలో వెలిగించడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. లక్షపత్రి పూజలు చేసుకోవడానికి దేవదాయ శాఖకు రూ.2,500 చెల్లించిన వారికి మాత్రమే లక్షపత్రి పూజ అనంతరం రాత్రికి జ్యోతిర్లింగార్చనను దీపారాధన సంఘ సభ్యులు ఏర్పాటు చేశారు. లక్షపత్రి పూజలు చేసుకున్న వారు జ్యోతిర్లింగార్చనలో దీపాలను వెలిగించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



గొల్లప్రోలులో గర్భిణులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్

పిఠాపురం: గొల్లప్రోలు పీహెచ్‌సీలో శనివారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్.సుబ్బారావు ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ బీపీ, మధుమేహం, రక్తపోటు, హైరిస్క్ ఉన్న గర్భిణులను సకాలంలో గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జననీ సురక్ష యోజన ద్వారా ఆసుపత్రిలో ప్రసవం జరిగిన తల్లికి ఉచితంగా 3 రోజులు భోజనం, మందులు అందజేస్తారని తెలిపారు. పర్యవేక్షకులు శ్రీనివాసరావు ఎ.బాషా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న బీజేపీ నేతలు

పిఠాపురం: బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని 43 బూత్‌ల్లో కమిటీలు వేయడం ద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ సూచించారు. పిఠాపురం సూర్యరాయ గ్రంథాలయంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ సంఘటన పరవ్ -2024, కార్యశాల సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి పెద్దిరెడ్డి రవికిరణ్, పార్టీ టౌన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవణం సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశం అనంతరం పలువురు పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు దాట్ల వెంకట సూర్యనారాయణరాజు, గండి కొండలరావు, పట్టణ అధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, తోట ఏడుకొండలు, బుర్రి మురళీధర్ రావు, అడబాల వీరమోహన్‌రావు, ఓలేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

కాకినాడ రూరల్: రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో కోరమాండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరకులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ సంఘం తరపున ప్రతి నెలా నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి కృష్ణమోహన్, ఆలీ అవర్, లక్ష్మి సృజన, మోహిని కుమారి, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నైసెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నైసెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రగాచి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగుళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగుళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగుళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కొయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రుఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకులం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55